17-02-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - తలపై వికర్మల భారం చాలా ఉంది, అందుకే ఇప్పటికీ శారీరక వ్యాధులు మొదలైనవి వస్తాయి, ఎప్పుడైతే కర్మాతీతులుగా అవుతారో, అప్పుడు కర్మభోగం సమాప్తమైపోతుంది"

ప్రశ్న:- అందరి అటెన్షన్ ను ఆకర్షించడానికి ఈ యూనివర్సిటీకి ఏ పేరు ఉండాలి?

జవాబు:- సత్యాతి-సత్యమైన జ్ఞాన విజ్ఞాన భవన్, పాండవ భవన్. జ్ఞానం అనగా నాలెడ్జ్ తో సంపద మరియు విజ్ఞానం అనగా యోగం తో ఆరోగ్యం లభిస్తాయి, అది కూడా 21 జన్మల కోసం లభిస్తాయి. కనుక పిల్లలైన మీరు; మనుష్యులకు ముక్తి-జీవన్ముక్తులను ఇచ్చేందుకు జ్ఞాన విజ్ఞాన ప్రదర్శనీని ఏర్పాటు చేయాలి. జ్ఞాన విజ్ఞాన భవన్ అన్న పేరుతో అందరి అటెన్షన్ వెళ్తుంది.

గీతము:- మా తీర్థాలు అతీతమైనవి... (హమారే తీర్థ్ న్యారే హై...)

ఓంశాంతి. ఈ పాటలో ఒక లైన్ వస్తుంది - నలువైపులా తిరిగాము... తీర్థాలలో మనుష్యులు నాలుగు ధామాల చుట్టూ తిరుగుతారు. ఇప్పుడు వాటి చుట్టూ ఎందుకు తిరుగుతారు? (ఇది చక్రంలో తిరగడము, సత్య-త్రేతా మొదలైన యుగాలలో తిరగడము) ఇది చుట్టూ తిరగడము. ఎంతగా తండ్రిని స్మృతి చేస్తారో, చక్రాన్ని తిప్పుతారో, అంతగా వికర్మలు వినాశనమవుతాయి. కనుక బాబాను చాలా స్మృతి చేయాల్సి ఉంటుంది ఎందుకంటే తలపై వికర్మల భారము చాలా ఉంది. శారీరక వ్యాధులైతే చివరి వరకు కొనసాగేదే ఉంది. కర్మభోగమైతే చివరి వరకు ఉంటుంది, ఇది గుర్తు. ఎప్పటివరకైతే కర్మాతీత అవస్థను చేరుకోరో, అప్పటివరకు ఏదో ఒక దుఃఖం కలుగుతూనే ఉంటుంది. చివరిలో ఇవన్నీ సమాప్తమవుతాయి. మనకు ముఖ్యమైనవి, జ్ఞానము మరియు యోగము. ఢిల్లీలో జ్ఞాన విజ్ఞాన భవన్ ఉంది. సత్యాతి-సత్యమైన జ్ఞాన విజ్ఞాన భవన్ అయితే ఇదే. జ్ఞానం అనగా నాలెడ్జ్, జీవన్ముక్తి. విజ్ఞానం అనగా ముక్తి. యోగాన్ని, విజ్ఞానం అని అనడం జరుగుతుంది. విజ్ఞానంతో ముక్తి, జ్ఞానంతో జీవన్ముక్తి. కనుక జ్ఞాన విజ్ఞాన భవన్, దీని గురించి వారికి వివరణ ఇవ్వాల్సి ఉంటుంది కూడా. కావున ఆ జ్ఞాన విజ్ఞాన భవన్ లో జ్ఞాన విజ్ఞాన ప్రదర్శనీ ఉండాలి, అప్పుడు మనుష్యులందరూ మరియు విదేశీయులు మొదలైనవారంతా వచ్చి భారత్ యొక్క ఈ సహజ యోగాన్ని మరియు జ్ఞానాన్ని అర్థం చేసుకోగలగాలి. మనుష్యులైతే పరమాత్మను సర్వవ్యాపి అని అంటారు. ఎలాగైతే మనం రియల్ (సత్యమైన) గీత అని రాస్తామో, అలా రియల్ జ్ఞాన విజ్ఞాన భవన్ అని రాయాల్సి ఉంటుంది. బాబా డైరెక్షన్ ఇస్తారు, రియల్ జ్ఞాన విజ్ఞాన భవన్, పాండవ భవన్ అన్న పేరు పెట్టినట్లయితే స్పష్టమవుతుంది. దానితో పాటు ఇది కూడా రాయండి, జ్ఞానంతో జీవన్ముక్తి, సదా ఐశ్వర్యవంతులుగా మరియు విజ్ఞానం అనగా యోగంతో సదా ఆరోగ్యవంతులుగా ఎలా అవుతారు అనేది వచ్చి అర్థం చేసుకోండి అని. ఎప్పుడైతే అర్థం చేసుకుంటారో, అప్పుడు అంటారు, నిజంగా ప్రాక్టికల్ గా సుఖ-శాంతులు కల దేవీ-దేవతా పదవి లభిస్తుంది అని. ఇది ఒక్కరికే అర్థం చేయించేటువంటి విషయం కాదు. దీని గురించి ప్రదర్శనీలు, మేళాలు చేయండి, అప్పుడు వేలాది మంది వచ్చి అర్థం చేసుకుంటారు. బాబా యుక్తిని తెలియజేస్తారు, వెంటనే వస్త్రంపై ప్రింట్ చేయించారు మరియు పెట్టేసారు. ఏదైనా తయారుచేయడానికి సమయం పట్టదు. మన చిత్రాలు చాలా బాగున్నాయి. దేశీయులైనా, విదేశీయులైనా, ఎవరైనా వచ్చి అర్థం చేసుకోవచ్చు. బాబా అంటారు, సృష్టి చక్రం యొక్క చిత్రాన్ని చాలా పెద్దగా తయారుచేయించాలి, దాని పక్కన మళ్ళీ విరాట రూపం యొక్క చిత్రం ఉండాలి. పైన పిలక ఉండాలి. కేవలం శివుడు మాత్రమే కాదు, త్రిమూర్తులైతే తప్పకుండా ఉండాలి ఎందుకంటే బ్రహ్మా ద్వారా స్థాపన అనేది నిరూపించాలి. ఈ బ్రాహ్మణులే పునర్జన్మలలోకి వచ్చేటువంటివారు. బ్రాహ్మణ నో దేవతా, దేవతా నో క్షత్రియ... ఈ మంచి చిత్రాన్ని తయారుచేసి పక్కన పెట్టాలి. అప్పుడు, ఈ జ్ఞాన యోగాలతో స్వర్గం ఎలా తయారవుతుంది అనేది అర్థం చేయించడం సహజమవుతుంది. ఈ బ్రాహ్మణులు దత్తత తీసుకోబడినవారు. ప్రజాపిత బ్రహ్మా ద్వారా బ్రాహ్మణులను రచించారు. అర్థం చేయించడానికి చాలా యుక్తి కావాలి. అందరికీ ఆహ్వానాన్ని పంపించాలి. పరమపిత పరమాత్మ ద్వారా రాజయోగాన్ని నేర్చుకొని కొత్త రాజధాని స్థాపన అవుతుంది అని చిత్రాలపై అర్థం చేయించడమైతే చాలా సహజము. ఈ బ్రహ్మాకుమార-కుమారీలుగా కోట్లలో ఏ ఒక్కరో అవుతారు. వారిలో కూడా ఆశ్చర్యం కలిగేలా ప్రశ్నిస్తారు, వింటారు, చెప్తారు, పారిపోతారు. ఇక్కడ పేదవారు కూడా ఉన్నారు, షావుకార్లు కూడా ఉన్నారు, అలాగే మధ్య తరగతి వారు కూడా ఉన్నారు. షావుకార్లు త్వరగా మేల్కోలేరు.

జ్ఞాన యజ్ఞంలో అనేక రకాల విఘ్నాలైతే కలుగుతాయని బాబా అయితే అర్థం చేయించారు. చాలా అత్యాచారాలు జరుగుతాయి. కామేశు, క్రోధేశులు ఉన్నారు కదా. విషం లభించని కారణంగా కొడతారు. కన్యలను కూడా వివాహం కోసం చాలా కొడతారు. బాబా అయితే అంటారు, ఎవరైతే శ్రీమతంపై నడుస్తారో, వారు శ్రేష్ఠాచారులుగా అవుతారు. బాబా రావడమే పతిత భ్రష్టాచారీ ప్రపంచంలోకి వస్తారు. ఈ రావణ రాజ్యంలో మొదట కామం మహాశత్రువు ఉంది. శ్రేష్ఠాచారీ రాజ్యాన్ని అయితే సంపూర్ణ నిర్వికారీ అని అంటారు. అందులో వికారాలు ఉండనే ఉండవు. కావున, అక్కడ జన్మ ఎలా జరుగుతుంది అనే ప్రశ్నే ఉత్పన్నమవ్వజాలదు. అరే, రామరాజ్యంలో విషము ఉండనే ఉండదు. ఇదైతే రావణ రాజ్యము, అందుకే రావణుడిని కాలుస్తారు. ఈ సమయంలో శ్రేష్ఠాచారులు ఎవరూ ఉండజాలరు. శ్రేష్ఠాచారులుగా తయారుచేయడము - ఇది ఒక్క పరమపిత పరమాత్మ పని మాత్రమే. స్వర్గం ఉన్నదే నిర్వికారీ ప్రపంచము. అక్కడ విషము ఉండనే ఉండదు ఎందుకంటే రావణ రాజ్యమే లేదు.

ఇప్పుడు మీరు యోగబలంతో రాజ్యాన్ని తీసుకుంటారు. రావణుడి సమాప్తి ఇప్పుడు జరిగేదే ఉంది. ఇప్పుడిది సంగమము. ఇప్పుడు మీరు సంపూర్ణంగా అవుతున్నారు. ఎప్పుడైతే సత్యయుగం ఆది జరుగుతుందో, అప్పుడు అక్కడ వికారులు ఒక్కరు కూడా ఉండలేరు. సంగమంలో ఇరువురూ ఉన్నారు కదా. మురికి నీరు, స్వచ్ఛమైన నీరు, వీటిదే సంగమము అని అంటారు. ఎప్పుడైతే మురికి పోతుందో, అప్పుడిక అది చూడడానికి కూడా కనిపించదు. కనుక ఇప్పుడు ప్రపంచం యొక్క సంగమము కూడా. ఇది ఆత్మ మరియు పరమాత్మల సంగమము. ఇకపోతే, నది మరియు సాగరముల సంగమమైతే పరంపరగా కొనసాగుతూనే వస్తుంది. నది అయితే సాగరంలోనే కలుస్తుంది. ఇకపోతే, నీటిలో తేడా అయితే ఉండనే ఉంటుంది. తండ్రి తప్ప మనుష్యులెవ్వరూ త్రికాలదర్శులుగా, త్రిలోకనాథులుగా తయారుచేయలేరు. త్రికాలదర్శులుగా మరియు త్రిలోకనాథులుగా మీరే అవుతారు. కృష్ణుడిని కూడా అలా అనలేరు. త్రిలోకనాథుడు, మూడు కాలాలను తెలిసినవారు ఒక్కరే. త్రిలోకనాథుడిగా, త్రికాలదర్శిగా పరమపిత పరమాత్మ తప్ప ఇంకెవ్వరూ ఉండరు. లక్ష్మీ-నారాయణులకైతే మూడు లోకాలు మరియు మూడు కాలాల జ్ఞానమే లేదు. ఆదిమధ్యాంతాల జ్ఞానం కూడా లేదు. ఇప్పుడైతే మన వద్ద మొత్తం జ్ఞానం ఉంది. మూడు లోకాల జ్ఞానం కూడా ఉంది. బాబాకు ఏ టైటిల్ అయితే ఉందో, అది బ్రాహ్మణులకు కూడా లభించగలదు. దేవతలకు కూడా ఈ జ్ఞానం లేదు. మీరు చాలా ఉన్నతమైనవారు, ఏ పిల్లలైతే స్వయాన్ని త్రిలోకనాథులుగా, త్రికాలదర్శులుగా భావిస్తారో, వారు ఇతరులను తమ సమానంగా తయారుచేయడంలో బిజీగా ఉంటారు. అందరికీ ఆహ్వానాన్ని ఇవ్వాలి. జ్ఞాన విజ్ఞానాలతో ఆరోగ్యం, సంపద ఎలా లభిస్తాయో వచ్చి అర్థం చేసుకోండి అని ప్రతి ధర్మం వారికి రాయాలి. ఢిల్లీలో జ్ఞాన విజ్ఞాన భవన్ లో కూడా ఇది ఉన్నట్లయితే, ఎంతమంది విదేశీయులు వచ్చి జ్ఞానం తీసుకుంటారు. ఆఖరికి, అంతిమంలోనైతే అందరూ అర్థం చేసుకోవాల్సిందే. వినాశనం కూడా తప్పకుండా జరగాల్సిందే, మరి అటువంటప్పుడు బాబాను ఎందుకు స్మృతి చేయకూడదు, దీని ద్వారా వికర్మలు కూడా వినాశనం అవుతాయి మరియు ఎంతెంతగా ఆత్మ శుద్ధంగా అవుతూ ఉంటుందో, అంతగా పదవి కూడా ఉన్నతమైనది లభిస్తుంది. అంతా జ్ఞానం మరియు విజ్ఞానం పైనే ఆధారపడి ఉంది. ముక్తిధామంలో నివసించేవారు యోగాన్నే ఇష్టపడతారు. వారి ఆత్మలో పాత్రనే ఆ విధంగా ఉంది మరియు దేవీ-దేవతా ధర్మం వారు జ్ఞానాన్నే ఇష్టపడతారు.

రోజురోజుకు పిల్లలైన మీ ఉన్నతి జరుగుతూ ఉంటుంది. మీరు పైకి వెళ్తూ ఉంటారు. వారు కిందకు పడుతూ ఉంటారు. మీది ఎక్కే కళ, మిగిలినవారందరిదీ దిగే కళ. అందరూ తిరిగి వెళ్ళాలి. అదైతే సాధారణ విషయము. ఇకపోతే, వారసత్వాన్ని తీసుకోవాలి. ఇది కూడా అర్థం చేసుకుంటారు, కల్పక్రితం ఎవరు ఏ పదవిని పొందారో, ఏ విధంగా పొందారో, అదంతా సాక్షిగా అయి చూస్తూ ఉంటారు. రావడమైతే చాలా మంది వస్తారు. రోజు రోజుకు యుక్తులు కూడా మంచి-మంచివి వెలువడుతూ ఉంటాయి. జ్ఞాన విజ్ఞాన భవన్ అనే పేరు ఉండాలి మరియు మంచి-మంచి చిత్రాలు ఉండాలి. ప్రపంచంలోనైతే ఎన్నో వ్యర్థమైన చిత్రాలు ఉన్నాయి, కొందరు వివిధ భంగిమలలో ఉన్న కృష్ణుని ఆర్ట్ చిత్రాలను తయారుచేస్తారు. మీకు వాటి అవసరమే లేదు. అక్కడ దేవతలు డాన్స్ చేస్తారు, వారైతే సంతోషంగా ఆటపాటలు జరుపుకుంటారు. ఈ ఆర్ట్ మొదలైనవైతే ఇక్కడి పద్ధతులు. అక్కడైతే రాకుమారీ-రాకుమారులు ఆడుకుంటారు. అక్కడ సినిమాలు మొదలైనవేవీ ఉండవు. ఈ విషయాలన్నింటి గురించి మీకు ఇక్కడే తెలుసు. తండ్రిని కూడా మీరే గుర్తిస్తారు. వీరు ఎవరు అనేది మనుష్యుల బుద్ధిలో ఏమైనా కూర్చుంటుందా! ఎందుకంటే శ్రీకృష్ణుని పేరు విన్నారు. చిత్రం కూడా ఫస్ట్ క్లాస్ గా ఉంది. పేరే శ్యామసుందరుడు. కామ చితిపై కూర్చున్నట్లయితే శ్యామంగా అయిపోతారు. జ్ఞాన చితిపై కూర్చోవడంతో మళ్ళీ అర్ధకల్పానికి తెల్లగా అయిపోతారు. ఇది బుద్ధిలోకి రావాలి, సత్యయుగంలో 21 జన్మలు సుందరంగా ఉండేవారు, తర్వాత కామ చితిపై కూర్చొని రకరకాల నామ రూపాలలోకి వచ్చి

శ్యామముగా అయ్యారు. నల్లగా ఎందుకు చేసారు అనేది వారు అర్థం చేసుకోలేరు. ఇప్పుడు ఎలా అర్థం చేయించాలి, ఎవరి చిత్రాన్ని చూపించాలి అనేది మీకైతే తెలుసు. శ్యామము మరియు సుందరము అని వీరినే అంటారు. రామచంద్రుడిని కూడా శ్యామసుందరుడు అని అంటారని కాదు. వారిని నల్లగా ఎందుకు చేసారో అర్థం చేసుకోరు. ఈ సమయంలో అందరూ నల్లగానే ఉన్నారు. అర్థం చేసుకోవాల్సిన ఈ విషయాలైతే చాలా బాగున్నాయి. కానీ ఎవరైనా వాటిని మంచి రీతిలో అర్థం చేసుకోవాలి. ప్రదర్శినీలో నేర్చుకునే అవకాశం చాలా బాగుంటుంది. మంచి-మంచి కుమార్తెలు మైదానంలోకి రావడమనేది జరగవచ్చు. మిగిలినవారు నేర్చుకోవచ్చు. ఆహ్వానాన్ని అయితే అందరికీ ఇవ్వాలి. ఎవరైనా నిందిస్తే నిందించవచ్చు, సంగమంలో నిందలైతే పడాల్సే ఉంటుంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. శ్రీమతంపై నడుస్తూ శ్రేష్ఠాచారులుగా అవ్వాలి. కామం మహాశత్రువుపై విజయులుగా అయి సంపూర్ణ నిర్వికారులుగా అవ్వాలి. అత్యాచారాలకు భయపడకూడదు.

2. యోగబలంతో ఆత్మను శుద్ధంగా చేసుకోవాలి. త్రికాలదర్శులుగా, త్రిలోకనాథులుగా అయి ఇతరులను తమ సమానంగా తయారుచేసే సేవలో బిజీగా ఉండాలి. అన్ని ధర్మాల వారికి సందేశాన్ని తప్పకుండా ఇవ్వాలి.

వరదానము:- స్నేహానికి రిటర్న్ లో స్వయాన్ని టర్న్ (పరివర్తన) చేసుకునే సత్యమైన స్నేహీ సో సమాన భవ
తండ్రికి పిల్లల పట్ల అతి స్నేహం ఉంది, అందుకే స్నేహులలోని లోపాలను చూడలేరు. తండ్రి, పిల్లలను తమ సమానంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా చూడాలని కోరుకుంటారు. అలాగే పిల్లలైన మీరు కూడా అంటారు, బాబాకు మేము స్నేహానికి రిటర్న్ లో ఏమివ్వాలి? కనుక, స్వయాన్ని పరివర్తన చేసుకోండి - ఈ రిటర్న్ నే తండ్రి పిల్లల నుండి కోరుకుంటున్నారు. స్నేహంలో లోపాలను త్యాగం చేయండి. భక్తులైతే శిరస్సును ఖండించుకోవడానికి కూడా తయారవుతారు. మీరు శరీరం యొక్క శిరస్సును ఖండించుకోకండి కానీ రావణుడి శిరస్సును ఖండించండి, లోపాలు అనే శిరస్సును కొద్దిగా కూడా ఉంచకండి.

స్లోగన్:- ప్రతి కర్మను చేస్తూ సాక్షీతనపు సీట్ పై ఉన్నట్లయితే తండ్రి మీకు సహచరునిగా అవుతారు.

మాతేశ్వరిగారి అమూల్యమైన మహావాక్యాలు -

“సంపూర్ణ పురుషార్థం యొక్క సిద్ధి **21** జన్మల సుఖపు ప్రారబ్ధము”

చూడండి, పరమాత్మతో ఎంతటి సంపూర్ణ సంబంధాన్ని జోడించాలంటే, దానితో 21 జన్మల కోసం సుఖం ప్రాప్తించాలి, ఇది పురుషార్థం యొక్క సిద్ధి. కానీ 21 జన్మలు అనే మాటను విని చల్లబడిపోకండి, 21 జన్మల కోసం ఇంతగా ఈ సమయంలో పురుషార్థం చేసినా కూడా, మళ్ళీ 21 జన్మల తర్వాత పడిపోయేదే ఉంది అన్నట్లయితే సిద్ధి ఏమైనట్లు. కానీ డ్రామాలో ఆత్మలకు ఎంతటి సర్వోత్తమ సిద్ధి నిశ్చితమై ఉందో, అదైతే లభిస్తుంది కదా. తండ్రి అయితే వచ్చి మనల్ని సంపూర్ణ స్థితికి చేరుస్తారు. కానీ పిల్లలైన మనం బాబాను మర్చిపోయినట్లయితే తప్పకుండా పడిపోతాము, ఇందులో తండ్రి దోషమేమీ లేదు. ఇప్పుడు ఏదైనా లోటు ఉంటే - సత్య-త్రేతా యుగాలలో పిల్లలైన మన సుఖమంతా ఈ జన్మ యొక్క పురుషార్థంపై ఆధారపడి ఉంటుంది, మరి అటువంటప్పుడు సంపూర్ణ పురుషార్థం చేసి తమ సర్వోత్తమ పాత్రను ఎందుకు అభినయించకూడదు, ఇంకా అత్యంత మంచి పురుషార్థం చేసి పూర్తి వారసత్వాన్ని ఎందుకు తీసుకోకూడదు. మనిషి సదా సుఖం కోసమే పురుషార్థం చేస్తాడు. సుఖ దుఃఖాలకు అతీతంగా అయ్యేందుకు ఎవరూ పురుషార్థం చేయరు. డ్రామా అంతిమంలో పరమాత్మ వచ్చి ఆత్మలందరికీ శిక్షలు ఇచ్చి పవిత్రంగా చేసి, పాత్ర నుండి విముక్తులుగా చేస్తారు, ఇదైతే పరమాత్మ కార్యము. వారు తమ నిశ్చిత సమయానికి తమంతట తామే వచ్చి తెలియజేస్తారు. ఇప్పుడు, ఆత్మలు మళ్ళీ పాత్రలోకి రావాల్సే ఉంటుంది అన్నప్పుడు, మరి మంచి పురుషార్థం చేసి సర్వోత్తమ పాత్రను ఎందుకు అభినయించకూడదు? అచ్ఛా - ఓం శాంతి.